ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 17.05.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈరోజు స్వీడన్‌లోని గోథెన్‌బర్గ్ చేరుకుంటారు. ఆ దేశ ప్రధానమంత్రితో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.

2. 'జనాభా గణన 2027' మొదటి దశ కింద ఇళ్ల జాబితా గణన క్షేత్రస్థాయి ప్రక్రియలు - ఐదు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ప్రారంభమయ్యాయి.

3. ఈరోజు ప్రపంచ రక్తపోటు దినోత్సవం నిర్వహిస్తున్నారు.

4. నైరుతి రుతుపవనాలు – అరేబియా, బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవుల్లోకి ప్రవేశించాయని భారత వాతావరణ శాఖ తెలిపింది.

----------------------------------

**DAY PM VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈరోజు స్వీడన్‌లోని గోథెన్‌బర్గ్ చేరుకుంటారు. భారత్, స్వీడన్ ల మధ్య ద్వైపాక్షిక సంబంధాల సమగ్ర సమీక్షతో పాటు.. హరిత పరివర్తన, కృత్రిమ మేధ, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, స్టార్టప్‌లు, రక్షణ, అంతరిక్షం, వాతావరణ మార్పులు, పరస్పర ప్రజా సంబంధాలలో సహకారాన్ని పెంపొందించుకోవడానికి, ద్వైపాక్షిక వాణిజ్యాన్ని విస్తరించుకోవడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ - స్వీడన్ ప్రధానమంత్రి ఉల్ఫ్ క్రిస్టెర్సన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఇరు దేశాల ప్రధానమంత్రులు 'యూరోపియన్ రౌండ్ టేబుల్ ఫర్ ఇండస్ట్రీ'ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. 2026

జనవరిలో చారిత్రాత్మక 'భారత్-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమలులోకి వచ్చిన తర్వాత మోదీ ఐరోపా ఖండంలో పర్యటించడం ఇదే మొదటిసారి.

2025లో ద్వైపాక్షిక వాణిజ్యం రికార్డు స్థాయిలో 7.75 బిలియన్ యూఎస్ డాలర్లకు చేరుకుంది. అలాగే 2000 నుండి 2025 మధ్య కాలంలో భారత్ లో స్వీడన్ పెట్టుబడులు మొత్తం 2.8 బిలియన్ డాలర్లకు పైగా ఉన్నాయి.

**NSD**

**--------------------------**

**CENSUS - HOUSING CENSUS**

'జనాభా గణన 2027' మొదటి దశ కింద ఇళ్ల జాబితా తయారీ క్షేత్రస్థాయి ప్రక్రియలు ఐదు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ప్రారంభమయ్యాయి. దేశవ్యాప్తంగా కొనసాగుతున్న జనాభా గణన ప్రక్రియలో భాగంగా రాజస్థాన్, మేఘాలయ, మహారాష్ట్ర, జార్ఖండ్, ఢిల్లీలో ఈ పనులు ప్రారంభమయ్యాయి. మరోవైపు, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, బిహార్, చండీగఢ్, ఛత్తీస్‌గఢ్, దాద్రా నగర్ హవేలీ, డామన్ డయ్యూ, హర్యానా, మధ్యప్రదేశ్, పంజాబ్, తెలంగాణ, ఉత్తరాఖండ్‌లలో ఎన్యుమరేటర్ల ద్వారా ఇంటింటికీ వెళ్లి ఇళ్ల జాబితా రూపొందించే ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. సమగ్రమైన, ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించడానికి ఇంటింటి లెక్కింపు ప్రక్రియను కొనసాగిస్తూనే, మొదటిసారిగా డిజిటల్ సాధనాలను ఉపయోగించి 'జనాభా గణన 2027' నిర్వహిస్తున్నట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**--------------------------**

**PREZ - SC JUDGE**

సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య సవరణ ఆర్డినెన్స్ 2026 ప్రకటన ద్వారా ప్రధాన న్యాయమూర్తి కాకుండా, సుప్రీంకోర్టులో మంజూరైన న్యాయమూర్తుల సంఖ్యను 33 నుండి 37కి పెంచేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. ఈ ఆర్డినెన్స్ - సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య చట్టం 1956ను సవరిస్తుంది. ఈ సవరణతో, భారత ప్రధాన

న్యాయమూర్తితో కలిపి సర్వోన్నత న్యాయస్థానం మొత్తం న్యాయమూర్తుల సంఖ్య 38కి పెరుగుతుంది.

**NSD**

**--------------------------**

**YUVA SANGAM**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా ఏర్పేడులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తిరుపతిలో నిన్న "యువ సంగమం ఫేజ్-6 - ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐఐటీ తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ కె. ఎన్. సత్యనారాయణ మాట్లాడుతూ.. వివిధ ప్రాంతాల విద్యార్థులు ఒకరితో ఒకరు సంభాషించడానికి, దేశ సాంస్కృతిక వైవిధ్యం, వారసత్వాన్ని అర్థం చేసుకోవడానికి ఈ కార్యక్రమం ఒక అవకాశాన్ని కల్పిస్తుందని అన్నారు. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ 10 రోజుల కార్యక్రమం ఈనెల 27 వరకు కొనసాగుతుంది. విద్యార్థులలో సాంస్కృతిక మార్పిడి, మేధో వికాసం, జాతీయ సమగ్రతను పెంపొందించడం దీని ముఖ్య ఉద్దేశం.

**NSD**

**--------------------------**

**JPC - ONOE BILL**

ఒకే దేశం - ఒకే ఎన్నికల బిల్లుపై ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ నిన్న బెంగళూరులో రాజకీయ పార్టీలు, న్యాయ నిపుణులతో విస్తృతమైన సంప్రదింపులు జరిపింది.
సమావేశం అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన జేపీసీ చైర్మన్ పి.పి. చౌదరి.. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్, మాజీ ముఖ్యమంత్రి వీరప్ప మొయిలీలతో పాటు బీజేపీ, ఇతర పార్టీల ప్రతినిధులు పార్లమెంట్ ద్వారా జేపీసీకి పంపబడిన ఈ బిల్లుపై తమ అభిప్రాయాలను సమర్పించారని తెలియజేశారు.

**NSD**

**--------------------------**

## WORLD HYPERTENSION DAY

ఈరోజు ప్రపంచవ్యాప్తంగా "ప్రపంచ రక్తపోటు దినోత్సవం" నిర్వహిస్తున్నారు. రక్తపోటు అవగాహన మాసంలో భాగంగా ఈ రోజును జరుపుకుంటారు. అధిక రక్తపోటు పట్ల ప్రపంచవ్యాప్తంగా అవగాహన పెంచడం, దాని నివారణ, గుర్తింపు, నియంత్రణను ప్రోత్సహించడం, అలాగే వ్యక్తిగత, సమాజ, ఆరోగ్య వ్యవస్థల స్థాయిలలో చర్యలను ప్రోత్సహించడం ఈ రోజు ముఖ్య ఉద్దేశం. "రక్తపోటును కలిసికట్టుగా నియంత్రిద్దాం, మీ రక్తపోటును క్రమం తప్పకుండా పరీక్షించుకోండి, ఈ నిశ్శబ్ద మహమ్మారిని ఓడించండి" అనేది ఈ సంవత్సరం ఇతివృత్తంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 1.4 బిలియన్ల మంది ప్రజలు రక్తపోటుతో బాధపడుతున్నాట్లు అంచనా.

**NSD**

---------------------------

## WORLD TELECOMMUNICATION DAY

ఈరోజు "అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్, సమాచార సమాజ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 1865లో పారిస్‌లో డిజిటల్ సాంకేతికతలకు సంబంధించిన ఐక్యరాజ్యసమితి సంస్థ 'ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్ యూనియన్' స్థాపించిన జ్ఞాపకార్థంగా ఈ రోజును జరుపుకుంటారు. ఇంటర్నెట్, ఇతర సమాచార, సమాజ సాంకేతికతల ఉపయోగం వల్ల సమాజాలకు, ఆర్థిక వ్యవస్థలకు లభించే అవకాశాలపై అవగాహన పెంచడం, అలాగే డిజిటల్ విభజనను తొలగించే మార్గాలను అన్వేషించడం ఈ రోజు ముఖ్య ఉద్దేశం. ప్రపంచాన్ని ముందుకు నడిపించే డిజిటల్ వ్యవస్థను బలోపేతం చేయాలని ఈ రోజు ప్రభుత్వాలు, పరిశ్రమలు - సమాజాలకు పిలుపునిస్తుంది.

**NSD**

---------------------------

## IMD- WEATHER

నైరుతి రుతుపవనాలు - అరేబియా సముద్రంలోని కొన్ని భాగాలు, బంగాళాఖాతం, అండమాన్ దీవులలోని కొన్ని ప్రాంతాలు, నికోబార్ దీవుల మొత్తానికి విస్తరించాయని భారత వాతావరణ

శాఖ తెలిపింది. ఈ నెల 26న నైరుతి రుతుపవనాలు కేరళంలోకి ప్రవేశించే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే 3-4 రోజుల్లో అండమాన్ నికోబార్ దీవులు, పశ్చిమ బెంగాల్, సిక్కిం, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, కేరళ, మాహే, దక్షిణ కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే రెండు రోజుల పాటు బిహార్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడా, ఒడిశా, రాయలసీమ, ఆంధ్రప్రదేశ్, కొంకణ్, గోవా, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా ఐఎండీ తెలిపింది. రేపు మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, విదర్భలలో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

**NSD**

---------------------------

**IPL CRICKET**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు ధర్మశాలలోని హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో జరిగే మ్యాచ్ లో  పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడుతాయి. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. ఆలాగే ఈ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగే మరో మ్యాచ్ లో  ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లు తలపడుతాయి.

కాగా నిన్న రాత్రి కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు, గుజరాత్ టైటాన్స్ జట్టుపై 29 పరుగుల తేడాతో విజయం సాధించింది.

**NSD**

---------------------------

**PM - MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ నెల 31వ తేదీ చివరి ఆదివారం ఉదయం 11 గంటలకు

ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 134వ సంచిక.

ఈ కార్యక్రమం కోసం ప్రజలు తమ ఆలోచనలను, సూచనలను టోల్-ఫ్రీ నంబర్ 1800-11-7800 ద్వారా పంపించవచ్చు. అలాగే నరేంద్ర మోదీ యాప్ లేదా మైగవ్ ఓపెన్ ఫోరమ్ ద్వారా కూడా ఆన్‌లైన్‌లో తమ అభిప్రాయాలను పంచుకోవచ్చు. 1-9-2-2 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి, SMS ద్వారా వచ్చే లింక్‌ను అనుసరించడం ద్వారా నేరుగా ప్రధానమంత్రికి తమ సూచనలను అందించవచ్చు. రాబోయే సంచిక కోసం సూచనలు ఈ నెల 29వ తేదీ వరకు స్వీకరిస్తారు.

**NSD**

**--------------------------**

**SANJIO DP-II 17/05/26**

**DAY PM VISIT**

Prime Minister Narendra Modi will reach in Gothenburg today on a two-day visit to Sweden, marking a historic milestone in India-Sweden relations. He will hold bilateral talks with Swedish Prime Minister Ulf Kristersson to review cooperation in trade, green transition, AI, emerging technologies, startups, resilient supply chains, defence, space, climate action, and people-to-people ties. The two leaders will also address the European Round Table for Industry alongside European Commission President Ursula von der Leyen.

This visit is the third leg of Prime Minister Modi’s UAE and European tour and his first to Europe since the India-EU Free Trade Agreement took effect in January 2026. Bilateral trade reached a record 7.75 billion US dollars in 2025, with Swedish investment in India totaling over 2.8 billion dollars between 2000 and 2025. The partnership was strengthened during Modi’s 2018 visit, which led to the Joint Innovation Partnership for a Sustainable Future.

Yesterday, in the second leg of the Prime Minister's tour, India and the Netherlands have agreed to elevate their bilateral relationship to a strategic partnership, following talks between Prime Minister Modi and

Dutch Prime Minister Rob Jetten in The Hague.

The leaders reviewed cooperation across trade, defence, technology, water management, clean energy, healthcare, and education. Several agreements were signed to strengthen collaboration in key areas.

Prime Minister Modi described the Netherlands as one of India's key European partners and said the relationship is rooted in shared democratic values, strong economic ties, and people-to-people connections. He called for greater collaboration in emerging sectors, combining Dutch expertise with India's speed and skill to expand innovation, sustainability, investment, and defence cooperation.

Dutch Prime Minister Rob Jetten highlighted the growing importance of ties with India and supported stronger economic and strategic cooperation.

**<<<>>> CB/ 1035**

**SANJIO DP-I 17.05.2026**

**PM - MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani on the 31st of May. It will be the 134th episode of the monthly radio programme.

People can submit their ideas and suggestions for the programme through the toll-free number 1800-11-7800. They can also share their input online via the Narendra Modi App or the MyGov Open Forum. The citizens can also give a missed call on 1922 and follow the link received in SMS to directly give their suggestions to the Prime Minister. Suggestions for the upcoming episode will be accepted until the 29th of this month.

**<><><> DIPENDRA/1010**

**SHUKLA::JAIRAJ DP-I 17.05.2026**

**YUVA SANGAM**

The "Yuva Sangam Phase-6 - Ek Bharat Shreshtha Bharat" programme was inaugurated at the Indian Institute of Technology Tirupati in Yerpedu, Tirupati district the previous day, by District Collector Dr. S. Venkateshwar. Speaking on the occasion, IIT Tirupati Director Prof. K. N. Satyanarayana said the programme provides an opportunity for students from different regions to interact and understand the country's cultural diversity and heritage. The 10-day programme, organised under the Union

Ministry of Education, will continue till May 27. It aims to promote cultural exchange, intellectual development and national integration among students.

Students from various colleges in Pune are participating in the programme. As part of the initiative, they will visit temples, historical sites and important developmental centres across Andhra Pradesh to learn about Indian culture, traditions and the State's progress in different sectors. The participants will also visit Amaravati, Chandragiri Fort and industrial establishments in the State. They are scheduled to witness the rocket launch at Sriharikota on May 21.

**ALLU MURALI/ VIJAYAWADA/MAIL/0830 HRS**

**SHUKLA MP-I 17.05.2026**

**IMD- WEATHER**

The India Meteorological Department (IMD) said that the Southwest monsoon has advanced into some parts of Arabian Sea, Bay of Bengal, many parts of Andaman Sea and Andaman Islands and entire Nicobar Islands. According to the IMD, Southwest monsoon is likely to set in over Kerala on 26$^{th}$ of this month. The weather agency predicted heavy to very heavy rainfall at isolated places over Andaman and Nicobar Islands, Sub-Himalayan, West Bengal, Sikkim, Tamil Nadu, Puducherry, Karaikal, Kerala, Mahe and South Interior Karnataka during the 3-4 days. The Met Department estimated the thunderstorms accompanied with lightning and gusty winds over Bihar, Chhattisgarh, Jharkhand, Madhya Maharashtra, Marathwada, Odisha and Rayalaseema, Coastal Andhra Pradesh, Konkan, Goa, Telangana, Himachal Pradesh and Uttarakhand for next two days. The weather agency has predicted heat wave conditions in Madhya Pradesh, Rajasthan, Uttar Pradesh and Vidarbha tomorrow.

**SAKLEN/0658**

**SHUKLA MP-II 17.05.2026**

**WORLD HYPERTENSION DAY**

World Hypertension Day is being observed today globally. The day is a part of Hypertension Awareness Month, aiming to raise global awareness about high blood pressure, promote prevention, detection, and control, and encourage action at individual, community, and health-system levels. The theme for this year is "Controlling Hypertension Together: check your blood pressure regularly, defeat the silent killer".

Hypertension remains the leading preventable cause of premature death worldwide. An estimated 1.4 billion people live with hypertension globally. Despite the availability of effective and affordable treatments, many people are unaware of their condition, and only about one in four people with hypertension have their blood pressure adequately controlled.

**CHIRAG/NET/0753**

**SHUKLA MP-II 17.05.2026**

**WORLD TELECOMMUNICATION DAY**

World Telecommunication and Information Society Day is being observed today globally. This day commemorates the founding of the International Telecommunication Union (ITU) - the United Nations Agency for Digital Technologies in 1865 in Paris. The purpose of this day is to help raise awareness of the possibilities that the use of the Internet and other information and communication technologies (ICTs) can bring to societies and economies, as well as of ways to bridge the digital divide. The day also calls on governments, industry, and communities to strengthen the digital lifelines that keep the world running. Theme for this year is - "Digital lifelines: Strengthening resilience in a connected world."

**CHIRAG/NET/0738**

**SHUKLA MP-I 17.05.2026**

**PREZ - SC JUDGE**

President Droupadi Murmu has approved an increase in the sanctioned strength of judges in the Supreme Court from 33 to 37, excluding the Chief Justice of India, through the promulgation of the Supreme Court (Number of Judges) Amendment Ordinance, 2026. According to the gazette notification, published by the Law and Justice Ministry, the ordinance amends the Supreme Court (Number of Judges) Act, 1956. With this amendment, the total strength of the apex court, including the Chief Justice of India, will rise to 38 judges.

**SAKLEN/0650**

**SANJIO DP-I 17.05.2026**

**CENSUS - HOUSING CENSUS**

The field operations for the Houselisting and Housing Census under

Phase - 1 of Census 2027 have commenced in five States and Union Territories. These States and UT are Rajasthan, Meghalaya, Maharashtra, Jharkhand and Municipal Corporation of Delhi area in Delhi NCT as part of the ongoing nationwide Census exercise. Meanwhile, House-to-House Houselisting Operations by Enumerators are presently in progress in Andhra Pradesh, Arunachal Pradesh, Bihar, Chandigarh, Chhattisgarh, Dadra and Nagar Haveli and Daman and Diu, Haryana, Madhya Pradesh, Punjab, Telangana and Uttarakhand. Union Home Ministry said, Census 2027 is being conducted using digital tools for the first time while retaining the traditional door-to-door enumeration process to ensure comprehensive and accurate coverage. During field visits, the information relating to housing conditions, household details, amenities available and assets possessed by households is being collected through a structured questionnaire comprising 33 notified questions.

The Ministry said, the Self-Enumeration facility has commenced today in Gujarat, Jammu and Kashmir, Ladakh and Puducherry and will remain available till 31st of this month. The Self-Enumeration facility is also currently underway in Uttar Pradesh and will continue till 21st May. The Self-Enumeration facility, introduced for the first time in Census operations, continues to receive an encouraging response from the public. More than one crore 44 lakh households have already completed Self-Enumeration through the official portal across 25 States and UTs. The initiative marks a significant step towards digitisation of Census operations and offers residents a convenient and secure platform to participate in the Census process.

**<><>DIPENDRA/1116**